## క్లుప్తంగా

### పాఠశాలకు వితరణ



నగదును అందజేస్తున్న దాతలు

ఏన్కూరు: మండల పరిధిలోని తిమ్మారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన మహిదర్‌కుమార్ ఆయన కుమారుడు గోపికృష్ణ జ్ఞాపకార్థం 50 వేల నగదును శనివారం అందజేశారు. ఈ నగదును బ్యాంకులో డిపాజిట్ చేసి దీనిపై వచ్చే వార్షిక ఆదాయాన్ని 9వ తరగతిలో ప్రథమ, ద్వితీయ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఇవ్వనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోత్కురి వెంకటేశ్వరావు, సత్యంబాబు, పార్థసారధి, జనార్దన్, రామకృష్ణ, గోపి పాల్గొన్నారు.

### శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

సత్తుపల్లి: ఏపీలోని చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయాన్ని శనివారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితులు, ఆలయ కమిటీ ఆధ్వర్యాన సండ్ర కుటుంబ సభ్యులను సత్కరించారు.

### అన్నదానం

తల్లాడ: అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ సాధన కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని మండల పరిషత్ జేఈ అశోక్ ప్రారంభించారు. అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ సాధన కమిటీ అధ్యక్షులు మోదుగు ఆశీర్వాదం, మాజీ ఎంపీపీ కాంపల్లి రాము, మేడి బసవయ్య, చిన్న యేసు, బోనాసి శ్రీను, ఇస్నేపల్లి వెంకటేశ్వర్లు, అద్దంకి సురేష్, నాగన్న, సురేష్ పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి పరామర్శ



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సీతక్క

వైరారూరల్: వైరా మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్యనగర్ చెందిన ఉయ్యూరు నరసింహారావు ఇటీవల ప్రమాదవశాత్తు జేసీబీ తగిలి మృతిచెందారు. ఈ మేరకు ములుగు ఎమ్మెల్యే సీతక్క శనివారం నరసింహారావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. నాయకులు చెరుకూరి కిరణ్, దోనేపూడి సురేందర్, రాచకొండ సాయి పాల్గొన్నారు.

### ఆలయ కమిటీ ఎన్నిక

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలోని శ్రీజ్ఞాన సరస్వతీదేవి ఆలయ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొడిమెల అప్పారావు, ఉపాధ్యక్షుడిగా జి.నాగభూషణం, ఎ.శ్రీనివాసరావు, ఎంఎస్ఆర్ శర్మ, ప్రధాన కార్యదర్శిగా ఎస్ఎల్ నర్సింహారావు, జాయింట్ సెక్రటరీలుగా సిహెచ్ వెంకటేశ్వరరావు, వి.వినోదరావు, కోశాధికారిగా మాదిరాజు పుల్లారావు, కో–ఆర్డినేటర్‌గా ఎస్.శివరామప్రసాద్, గౌరవ అధ్యక్షుడిగా కె.జన్మోహన్‌రావులతో కమిటీ ఎన్నుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

### భట్టిని కలిసిన నాయకులు



భట్టితో శ్రీనివాసరావు, నాయకులు

మధిర: రాష్ట్రంలో ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అలుపెరగని బాటసారి మాదిరిగా పాదయాత్రను విజయవంతంగా నిర్వహించారని ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు, మధిర వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు రంగా శ్రీనివాసరావు తెలిపారు. పాదయాత్రలో ఉన్న భట్టిని శనివారం ఆయన కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు భట్టి పాదయాత్ర చేపట్టడం అభినందనీయమన్నారు. ఆయన వెంట సీనియర్ నాయకులు టీవీ రెడ్డి తదితరులు ఉన్నారు.

### పోషకాహారం తీసుకోవాలి

ఏన్కూరు: తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వేజర్లు వెంకటామ్మ, రేఖాభాయిలు తెలిపారు. మండల పరిధిలోని గార్లఒడ్డు, రాజలింగాల అంగన్‌వాడీ కేంద్రాలను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల ఎత్తు,బరువులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

# అటు నటన.. ఇటు రచన!

**కళారంగంలో రాణిస్తున్న యుగంధర్**

- నాటికలు, పాటల రచయితగా గుర్తింపు
- యూట్యూబ్ చిత్రాలు, మినీ చిత్రాల్లో నటన కూడా..



ప్రముఖుల చేతుల మీదుగా సన్మానం పొందుతున్న యుగంధర్

సత్తుపల్లిరూరల్: కళలంటే ఆయనకు ప్రాణం.. సొంతంగా నాటికలు రాసి తాను ఓ పాత్రలో నటించడం ద్వారా తన కళాతృష్ణ తీర్చుకుంటాడు. అంతేకాక యూ ట్యూబ్ చిత్రాలు, చిన్న చిత్రాలే కాక ఒకటి, రెండు పెద్దచిత్రాల్లోనూ పాత్రలు పోషించి సత్తా చాటుతున్నాడు. అలాగే, పాటలు రచించి పాడటంలో పేరున్న చిట్టూరి యుగేందర్ సత్తుపల్లి వాసలకు చిరపరిచితుడు. జీవితం నేర్పిన పాఠాలతోనే కథలు, పాటలు రచించడం, గానం చేయడం హాబీగా మార్చుకున్న ఆయనపై కథనం.

**సింగరేణిలో ఉద్యోగ విరమణ**

చిట్టూరి యుగేందర్38 ఏళ్లు సింగరేణిలో విధులు నిర్వర్తించి 2018లో ఉద్యోగ విరమణ చేశారు. ఉద్యోగం చేస్తున్న సమయాన ఏటా జరిగే రక్షణ వారోత్సవాల్లో ఆయన రక్షణ, ఉత్పత్తి, ఉత్పాదకత, నాణ్యత తదితర అంశాలపై స్వయంగా నాటికలు, పాటలు రచించి ప్రదర్శనలు ఇచ్చేవారు. పర్యావరణ పరిరక్షణ, ప్రాధాన్యతను వివరిస్తూ అనేక ప్రదర్శలు కూడా ఇచ్చారు. అంతేకాకుండా సింగరేణి నిర్వహించే అనేక కార్యక్రమాలు, కార్మిక సంక్షేమ పథకాలపై నిర్మించిన పలు లఘు చిత్రాల్లోనూ నటించారు. ప్రస్తుతం ఆయన ఉద్యోగ విరమణ చేసినా సంస్థలోని అధికారుల వినతితో ప్రదర్శలు ఇస్తున్నారు.



**కళనే నమ్ముకున్నా..**

నా ప్రాణం ఉన్నంత వరకు.. నాకు జీవితాన్ని ఇచ్చిన సింగరేణి సంస్థలో అధికారులు సహకరిస్తే కార్మికుల కోసం ప్రదర్శనలు ఇస్తూనే ఉంటాను. మాలాంటి ప్రతిభ ఉన్న కళాకారులను నూతన దర్శకులు, నిర్మాతలు ప్రోత్సహించాలి.

– చిట్టూరి యుగంధర్

సండే స్పెషల్

**మినీ, యూట్యూబ్ చిత్రాల్లో..**

ఓ పక్క సొంతంగా నాటికలు, పాటలు రచిస్తూ ప్రదర్శనలు ఇస్తున్న యుగేందర్ మరోపక్క సినీ రంగంపై వైపు కూడా అడుగులు వేస్తున్నారు. నటనపై మక్కువతో మగువ దిశ మారిది, రైతే రాజు, మార్పు, అణగారిన జీవితాల్లో అక్షరజ్యోతి, రక్షణ కవచం తదితర యూట్యూబ్ చిత్రాల్లో నటించారు. అలాగే, ప్రముఖ నటులు సుమన్, శివకృష్ణతో కలిసి నటించిన త్యాగాల వీణ చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. ఇంకా మరికొన్ని చిత్రాల్లో వివిధ పాత్రలు పోషించారు.



'త్యాగాలవీణ' షూటింగ్‌లో..

# అడుగడుగునా అవమానించారు..

- అందుకే బీఆర్ఎస్‌కు రాజీనామా
- సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఇద్దరు కౌన్సిలర్లు



మాట్లాడుతున్న సుజలరాణి, పక్కన పద్మ జ్యోతిరెడ్డి, రాంబాబు తదితరులు

సత్తుపల్లి: కనీస గౌరవం ఇవ్వకపోవడంతో అడుగడుగునా అవమానాలు ఎదుర్కొన్నామని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలరాణి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు కౌన్సిలర్లు మందపాటి పద్మజ్యోతిరెడ్డి, దూదిపాల రాంబాబుతో కలిసి బీఆర్ఎస్ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు శనివారం ప్రకటించారు. అనంతరం తోట గణేష్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. నిస్వార్థంగా రాజకీయాలు చేద్దామనుకుంటే కొందరు తమపై నిందలు మోపారని, కనీస ప్రొటోకాల్ పాటించలేదని చెప్పారు. ప్రజల కోసం ఏ పని చేయలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి రాజకీయ ప్రయాణం చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అనంతరం కొండూరు సుధాకర్ మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి పనిచేస్తూ కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, ఉడతనేని అప్పారావు, కొత్తూరు కోటేశ్వరరావు, మందపాటి రవీందర్‌రెడ్డి, నాగళ్ల భాస్కర్, ఉప్పలనేని హన్మంతరావు పాల్గొన్నారు.

## నిందలు మోపడం సరికాదు: చైర్మన్ కూసంపూడి మహేష్



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ మహేష్

గౌరవం ఇవ్వలేదని, అవినీతి చేశామని చెబుతున్న తమపై ఏ ఆరోపణను నిరూపించినా రాజీనామాకు సిద్ధమేనని సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ చెప్పారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పార్టీ మారాలనే నిర్ణయం ఎవరైనా తీసుకోవచ్చు. కానీ... నిందలు వేయటం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ఇప్పుడు పార్టీ మారిన ముగ్గురు కౌన్సిలర్లు అందరికంటే ఎక్కువ పనులు చేయించుకున్నారని తెలిపారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సైతం కులాల ప్రాతిపదికన కాకుండా అందరిని సమదృష్టితో చూశారని చెప్పారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.కే.రఫీ, మల్లూరు అంకమరాజుతోపాటు చల్లగుండ్ల కృష్ణయ్య, కొత్తూరు ఉమామహేశ్వరరావు, వీరపనేని బాబి, వేములపల్లి మధు, ప్రవీణ్, నడ్డి ఆనందరావు, దొడ్డాకుల గోపాలరావు, ఎం.డీ.గఫార్‌ఖాన్, ఎస్‌కే.అబ్దుల్లా, ఎస్.కే.నాగుల్‌మీరా, మేకల నర్సింహారావు, కంటే అప్పారావు, ప్రవీణ్, తడికమళ్ల ప్రకాశరావు, నరుకుళ్ల శ్రీనివాసరావు, అమరవరపు కృష్ణారావు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్స్ డే..



మధిర: వైద్యులను సన్మానిస్తున్న స్విమర్స్ అసోసియేషన్ సభ్యులు



కల్లూరు: వైద్యులకు సన్మానం..



తల్లాడలో..



పెనుబల్లిలో..

మధిర: మధిర ప్రభుత్వాస్పత్రిలో పనిచేస్తున్న వైద్యులను శనివారం డాక్టర్స్ డే సందర్భంగా మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ దేవునికి ప్రతిరూపం వైద్యులు అని తెలిపారు. అనంతరం వైద్యులు కనకపుడి అనిల్ కుమార్, దగ్గుబాటి శ్రీను, పుష్పలత తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఊటుకూరి భాస్కరరావు, ఆదూరి అబ్రహం, భూక్యా హనుమ, చుక్కా రాంబాబు, ఉప్పెల సాంబిరెడ్డి, చింతల అప్పారావు, శీలం శ్రీనివాసరెడ్డి, అబ్దుల్ హనీఫ్, రంగిశెట్టి శ్రీనివాసరావు, షకూర్, చింతల నాగేశ్వరరావు, గొల్లమండల శ్రీనివాసచారి పాల్గొన్నారు. అదే విధంగా సీనియర్ వైద్యులు వాసిరెడ్డి రామనాథంను టీడీపీ పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, కమ్మ సంఘం నాయకులు వేమూరి సునీల్ కుమార్, చెరుకూరి కృష్ణారావు తదితరులు అభినందించారు. డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

పెనుబల్లి : అభయా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎర్రమల చంద్రశేఖర్ రెడ్డి, సునీత రెడ్డిలను క్లబ్ అధ్యక్షుడు మేడా రామారావు ఆధ్వర్యంలో సన్మానించారు. క్లబ్ సభ్యులు కొల్లి కృష్ణమూర్తి, జక్కంపూడి రాజేశ్వరరావు పాల్గొన్నారు.

కల్లూరు: కల్లూరు ప్రభుత్వాస్పత్రిలో వైద్యులు నవ్యకాంత్, శ్రీజన్య, డాక్టర్ మౌనికలను సిబ్బంది సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సీహెచ్ఓ రేవతి, పీహెచ్ఎన్ సీత, హెల్త్ సూపర్‌వైజర్ గుండపనేని రామారావు, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ: తల్లాడలో వైద్యుల దినోత్సవం సందర్భంగా మండల వైద్యాధికారి రత్న మనోహర్‌ను సిబ్బంది సన్మానించారు. పీహెచ్‌సీ సూపర్‌వైజర్ కె.పెద్ద పుల్లయ్య, సీహెచ్ఓ భాస్కర్, స్టాఫ్‌నర్సు కళావతి, ఏఎన్ఎంలు జ్యోతి, శిరీష, త్రివేణి, అమృతరాజు పాల్గొన్నారు.

## సమస్యలు తక్షణమే పరిష్కరిస్తాం..

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని అన్నివార్డుల్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, ఏమైన సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో శనివారం వార్డు ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గృహలక్ష్మి పథకం అమలుపై సొసైటీ అధ్యక్షుడు చల్లగుండ్ల కృష్ణయ్య అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు రఫీ, కొత్తూరు ఉమా, అంకమరాజు, ఎస్‌కె రఫీ, నర్సింహారావు, నాగు పాల్గొన్నారు.

## రజకసంఘం నాయకుల హర్షం

సత్తుపల్లిరూరల్: తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థల ధోబీ సేవలను రజక సొసైటీలకే ఇవ్వాలని నిర్ణయించి బీసీ సంక్షేమశాఖ ఉత్తర్వులు జారీ చేయటం పట్ల సత్తుపల్లి రజక సంఘం శనివారం హర్షం వ్యక్తం చేసింది. గురుకులాలు, వసతిగృహాలు, క్రీడా హాస్టళ్లు, దేవాదాయశాఖ, ఆర్అండ్‌బీ, పోలీస్‌శాఖ, డీఎంఈ, డీహెచ్ఏ, టీవీవీపీ ఆస్పత్రుల్లోని ధోబీ సేవలను రజక సొసైటీలకే కేటాయించటంపై సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు సంఘం అధ్యక్షుడు బెల్లంకొండ రాము, రజకులు ధన్యవాదాలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన బైక్

కారేపల్లి: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలైన ఘటన కారేపల్లి–ఇల్లెందు ప్రధాన రహదారిపై శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని భాగ్యనగరం తండాకు చెందిన వ్యక్తి బైక్‌పై ఇల్లెందు నుంచి తండాకు వస్తుండగా, ఖమ్మం నుంచి ఇల్లెందు వైపు వెళ్తున్న కారు ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ నుజ్జునుజ్జు కాగా బైక్‌పై ఉన్న వ్యక్తి గాయాలయ్యాయి. కారుసైతం రోడ్డు పక్కకు దూసుకుపోవడంతో తృటిలో ప్రమాదం తప్పింది.

## గురపౌర్ణమి వేడుకలను విజయవంతం చేయాలి

ఏన్కూరు: మండల కేంద్రంలోని సాయిబాబా మందిరంలో సోమవారం నిర్వహించే ఆలయ 24 వార్షికోత్సవం, గురుపౌర్ణమి వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వ్యవస్థాపక అధ్యక్షుడు ఆవుల నర్సయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ పాల్గొంటారని పేర్కొన్నారు.

# మున్సిపాలిటీలో ఎమ్మెల్యే పర్యటన



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో శనివారం ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ పర్యటించారు. ఈ సందర్భంగా 4వ వార్డులో గుడా నర్సింహారావుకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందించడంతో పాటు పలువురిని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతరాములుతో పాటు కట్టా కృష్ణార్జున్‌రావు, మాదినేని సునీత, మద్దెల రవి, బీబా సాహెబ్, మోటపోతుల సురేష్, మరికంటి శివ, ఏదునూరి శ్రీను, నందిగామ మనోహర్, పణితి సురేష్, దాసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్యాలయం ముట్టడి

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని వెంగళరావునగర్‌లో సింగరేణి బాంబ్‌పేలుళ్ల వల్ల ఇంటిస్లాబ్ పెచ్చులూడిన ఇళ్లను శనివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ సందర్శించారు. అనంతరం బాధితులతో కలిసి సింగరేణి కార్యాలయాన్ని ముట్టడించారు. పీఓ వెంకటాచారిని కలిసి తక్షణమే బాధితులకు రూ.10 లక్షలు పరిహారం ఇవ్వాలని, లేకుంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కలుషిత బొగ్గునీటి వల్ల వెంగళరావునగర్ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. సంస్థ ఆధ్వర్యంలో వెంటనే ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావి నాగేశ్వరరావు, దేశిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఐ.కృష్ణ, కాంతారావు, ప్రసాద్, రాగం సత్యనారాయణ, బాజీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు నష్టం చేసేలా లేబర్‌కోడ్‌లు

ముదిగొండ: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలు, కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికుల స్థితి గతులను రోజు రోజుకు దిగజార్చాయని బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాత్నాకరం కోటం రాజు అన్నారు. ముదిగొండలో శనివారం ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్మిక వర్గంతో పాటు వ్యవసాయ కార్మికులు సామాన్య ప్రజలు సైతం దోపిడీకి గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్, జిల్లా సహాయ కార్యదర్శి మోహన్‌రావు, మండల కన్వీనర్ కల్యాణ్, నాయకులు ఇరుకు నాగేశ్వరరావు, చెరుకుపల్లి ఉపేందర్, మల్సూర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జనగర్జన సభను విజయవంతం చేయండి



వైరా: మాట్లాడుతున్న శ్రీధర్



మధిర: మాట్లాడుతున్న కోట రాంబాబు



బోనకల్: మాజీ ఎమ్మెల్యే, నాగర్‌కర్నూల్ డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ

వైరా: కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు, మాజీ ఎంపీ పొంగులేటి కాంగ్రెస్ పార్టీలో చేరిక సందర్భంగా ఖమ్మం వేదికగా నిర్వహించే కాంగ్రెస్ జనగర్జన సభను విజయవంతం చేయాలని సభ జిల్లా ఇన్‌చార్జ్ నందికంటి శ్రీధర్, మాజీ ఎంపీ మల్లు రవి, ములుగు ఎమ్మెల్యే సీతక్క పిలుపునిచ్చారు. పార్టీ వైరా కార్యాలయంలో శనివారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. సభలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుండి భారీ సంఖ్యలో చేరికలు జరగనున్నట్లు వివరించారు. సమావేశంలో మాలోతు రాందాస్ నాయక్, శీలం వెంకటనర్సిరెడ్డి, బాణోతు విజయబాయి, బాణోతు బాలాజీ, దాసరి దానియేలు, రాంపుడి రోశయ్య, దొడ్డ పుల్లయ్య, మట్టూరి కృష్ణారావు, చాపలమడుగు నరసింహారావు, పొట్టపల్లి శ్రీనివాస్, లకావత్ లచ్చిబాబు పాల్గొన్నారు.

మధిర: ఖమ్మంలో జరగబోయే జనగర్జన సభను విజయవంతం చేయాలని పొంగులేటి వర్గ నాయకుడు డాక్టర్ కోట రాంబాబు అన్నారు. పట్టణంలోని పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడగా వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, దేవిశెట్టి రంగారావు, కోటేశ్వరరావు, యర్రగుంట రమేష్, బండి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ రెడ్డి, కపిలవాయి శ్రీనివాసరాజు, చెన్నకేశవరెడ్డి, విజయరావు, నాగేశ్వరరావు, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..**

జన గర్జన సభను విజయవంతం చేయాలని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ పిలుపునిచ్చారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.

తల్లాడ: జనగర్జన సభను విజయవంతం చేయాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. గోపిశెట్టి వెంకటేశ్వర్లు, యర్రి నరసింహారావు, మీర్జా మహబు, పగడాల లచ్చిరెడ్డి, సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, కోసూరి వెంకటేశ్వర్‌రావు, కృష్ణమూర్తి, బాబు, వెంకటనారాయణ, తుమ్మలపల్లి రమేష్, లక్ష్మీరెడ్డి, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, నారపోగు వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం : జనగర్జన సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండలాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని పేర్కొన్నారు.

బోనకల్: జనగర్జన బహిరంగ సభను వివజయంతం చేయాలని సభ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, నాగర్ కర్నూల్ డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ కోరారు. మండలకేంద్రంలో పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడగా నాయకులు పైడిపల్లి కిషోర్, బంధం నాగేశ్వరరావు, కర్నాటి రామకోటేశ్వరరావు, గుగులోతు రమేష్, మైనేనీ నారాయణ, బద్రు నాయక్, సత్యనారాయణ, ప్రేమ్ కుమార్ తదితరులున్నారు.

# ప్రశాంతంగా గ్రూప్–4 పరీక్ష

గ్రూప్–4 పరీక్ష శనివారం సత్తుపల్లి, వైరా, మధిర నియోజకవర్గాల పరిధిలో ప్రశాంతంగా ముగిసింది. ఈ మేరకు పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకున్నారు. అభ్యర్థులను పోలీసులు, కేంద్రాల నిర్వాహకులు క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపించారు. మధిరలో అభ్యర్థులకు విశ్వశాంతి యూత్ ఆధ్వర్యంలో అల్పాహారాన్ని ఉచితంగా అందజేశారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



కొణిజర్ల: తనికెళ్లలోని పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థిని తనిఖీ చేస్తున్న వైరా ఏసీపీ రహమాన్



మధిర: అల్పాహారం అందజేస్తున్న యూత్ సభ్యులు



సత్తుపల్లిటౌన్: పరీక్ష కేంద్రం వద్ద బారులు తీరిన అభ్యర్థులు



వైరా: అభ్యర్థులను తనిఖీ చేస్తున్న పోలీసులు



హాల్ టికెట్‌ను పరిశీలిస్తున్న నిర్వాహకులు